This question paper contains 7 printed pages]

Your Roll No................

5293

B.A. (Programme)/I A

TELUGU LANGUAGE (B)—Paper I

*Time : 3 Hours* *Maximum Marks : 75*

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. ఏదైనా ఒక దానిని గురించి **150** పదాలలో లఘు ప్రసంగాన్ని వ్రాయండి: 15

I. మహిళా రిజర్వేషన్లు.

II. ట్రాఫిక్ నియమాలు.

III. ఆరోగ్య సంరక్షణ.

2. క్రింది అంశాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 3×5=15

ఇంద్ర ధ్వజము, దాని ననుసరించిన ఉత్సవము మన కావ్యములందు సూచింపబడినవి. ఈ ధ్వజోత్సవము భరతుని

నాట్య శాస్త్రమున వర్ణింపబడినది. నాటక ప్రయోగ ప్రారంభమున సూత్రధారుడు, జెండా పట్టుకొని పారిపార్శ్వకుడు రంగముపై ప్రవేశింతురు. నిర్ణీతకాల గణన మిప్పటి నుండియే ప్రారంభమగును. దీనినే నాళికా ప్రయోగమందురు. దేవతలందరును కేతుమంతులు. ప్రతి యొక్క దేవతయు, ధ్వజము కల్గియున్నట్లు పురాణాది గ్రంథములందు కలదు. చరిత్ర కాలమునాటికి అశోకుని 'గౌరవా' జెండా, ధర్మ బోధచేయుటకై దేశ దేశములందు గురుస్థాయిలో వెలసినది. గుప్తరాజుల పతాకము గరుడ్ ధ్వజము. తరువాత ఈ భారత దేశమును పాలించిన రాజు లందరికిని పతాకము లుండెను. రాణాప్రతాపుని కేతనము ఎర్రనిది. ఛత్రపతి శివాజీకి ఖడ్గప్రతిమ కల్గిన 'భగవా' జెండా యుండెను. కాలక్రమేణ స్వరాజ్య సంపాదనకు కృషి సల్పిన భరతీయులు పతాక నిర్ణయమును చేసుకొనిరి. ప్రఖ్యాతుడగు పింగళి వెంకయ్య బందరు నివాసి. మహాత్మునికి పరిచితుడు. వారు ఇరువది పైగా పతాకములను వివిధ భావములు స్ఫురించునట్లుగా

తయారుచేసిరి. 1921లో బెజవాడలో కాంగ్రెసు సమావేశము జరిగెను. పతాక ప్రస్తావన రాగా మహాత్ముడు వెంకయ్యతో 3 గంటల లోపుగా మనదేశ గౌరవమునకు సరిపోవు పతాకములను తయారుచేయవలసినదిగా వెంకయ్య తయారుచేసెను. అందు ఎరుపు ఆకుపచ్చ అడ్డముగా రంగులుండెను. దీనిని మహాత్ముడు స్వీకరించి, అందు పై రెండు రంగుల మధ్య తెలుపును, దానిపై రాట్నమును చేర్చుమనెను. ఈ పతాకమే 1947 వరకు కాంగ్రెసు పతాకముగా వర్ధిల్లెను. స్వరాజ్య అవతరణానంతరము విజ్ఞులందరు ప్రభుత్వాదికారముతో నేటి భారతీయ పతాకమును తీర్చిదిద్దారు. అందు పైన కాషాయరంగు మధ్యలో తెలుపు రంగు, దీనిపైన రాట్నము బదులుగా 24 ఆకులు గల అశోక చక్రము ముదురు నీలి రంగులో ఉంటుంది క్రింది ఆకుపచ్చ రంగు ఉంటుంది. ఈ ధ్వజమును 26-1-1950 నాడు భారత ప్రభుత్వము స్వీకరించినది. దీని ఉపయోగ విధులను గురించి ప్రభుత్వము శాసన బద్ధముగా నిర్ణయించినది. ఈ జెండాను

ఒక వ్యక్తి గౌరవానికి ఎగురవేయరాదు. మరే చిహ్నమును దీనికంటె ఎత్తుగా ప్రదర్శింపరాదు. ఇతర ధ్వజము లన్నింటిని, మన జాతీయ పతాకమునకు ఎడమవైపుననే కొంచెము క్రిందుగా ప్రదర్శింపవలెను. ప్రభుత్వ కార్యాలయము లన్నింటిపైనా ఎగుర వేయవలెను. భారత 'రిపబ్లిక్'డే. (26 జనవరి) నాడు, స్వాతంత్ర్య దినమున (15 ఆగస్టు), ప్రభుత్వము నిర్ణయించిన ఇతర పర్వ దినములందు ధ్వజమును ఎగురవేయవలెను.

I. ప్రాచీన కాలంలో వివిధ రాజుల జెండాలు ఏమిటి?

II. నాళికా ప్రయోగమంటే ఏమిటి?

III.జాతీయ పతాకము ఉపయోగ విధులలోని అంశాలను తెలపండి.

IV. మన జెండా రూప కర్త ఎవరు? ఆయనకు లభించిన సూచన లేవి?

V. మన జెండాలో వర్ణముల క్రమాన్ని పేర్కొనండి.